News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :216 | ఖమ్మం | గురువారం, సెప్టెంబర్ 10, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మా ఎమ్మెల్యేలపై దాడి.. మాపైనే కేసులా?



- గవర్నర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు
- పోలీసుల తీరుపై ఆధారాలు ఇచ్చామన్న కేటీఆర్
- సబిత, సునీత ఘటనలను వివరించిన నేతలు
- హామీల అమల్లో కాంగ్రెస్ విఫలమైందని ఆరోపణ
- రాష్ట్ర పరిస్థితులపై జోక్యం చేసుకోవాలని వినతి

3



## బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు

- ఇక ఫుల్ ఫోకస్ తెలంగాణాపైనే..
- తెలంగాణాలో అధికారంలోకి వస్తాం
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

3

## ఆయుష్ విద్యార్థులకు 'డబుల్' ధమాకా!

- హౌస్ సర్జన్లకు రూ.29,792
- పీజీలకు రూ.74,482 స్టైఫండ్
- భారీ పెంపుతో ప్రభుత్వం జీవో
- అల్లోపతి మెడికోలతో సమానంగా చెల్లింపులు
- మంత్రి దామోదర్‌కు విద్యార్థుల కృతజ్ఞతలు

రాష్ట్రంలోని ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, నేచురోపతి (ఆయుష్) విభాగాల్లోని హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఆయుష్ మెడికోల స్టైఫండ్‌ను అల్లోపతి వైద్య విద్యార్థులతో సమానంగా భారీగా పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

2





## భారతరత్నకు 'సర్' కష్టాలు

- ఒక్క అక్షరం తేడాతో చిక్కులు!
- పాత, కొత్త ఓటరు జాబితాల్లో పేరు సరిపోలలేదని సమాచారం
- ఈసీ నోటీసులు పంపినట్లు ప్రచారం
- నోటీసులేవీ అందలేదన్న రావు ప్రతినిధి
- గతంలో పద్మశ్రీ హాజబ్బకూ ఇదే సమస్య

4

# కుట్రదారులెవరైనా వదిలిపెట్టం!

= వరుస ఘటనలపై సమగ్ర విచారణ =



**దోషులపై క్రిమినల్ కేసులు ■ స్పీకర్‌కు ప్రభుత్వం అండగా ఉంటుంది**
**ప్రజా సమస్యలపై చర్చను అడ్డుకున్నారని ఆరోపణ**
**అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ**

శాసనసభ వర్షాకాల సమావేశాల ప్రారంభంలో చోటుచేసుకున్న కుట్రపూరిత సంఘటనలను ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని సభా నాయకుడు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఉదంతంలో భాగస్వాములైన బాధ్యులందరిపై సమగ్ర విచారణ జరిపించి, క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని ఆయన ప్రకటించారు. సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని ఉద్దేశించి దుర్భాషలాడటం, దళితులు నడిచిన నేలను శుద్ధి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం శాసనసభలో జరిగిన సుదీర్ఘ చర్చకు సీఎం సమాధానమిచ్చారు.

శాసనసభ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో చోటుచేసుకున్న ఘటనల వెనుక కుట్ర ఉందని, అందుకు బాధ్యులైన వారందరిపై సమగ్ర విచారణ జరిపించి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దర్యాప్తులో దోషులుగా తేలిన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని స్పష్టం చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. ఈ అంశాలపై బుధవారం శాసనసభలో జరిగిన సుదీర్ఘ చర్చకు సభా నాయకుడిగా సీఎం సమాధానమిచ్చారు. స్పీకర్‌కు ప్రభుత్వం, శాసనసభ అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. జరిగిన ఘటనలతో మానసిక ధైర్యం కోల్పోవద్దని స్పీకర్‌ను కోరారు. సభాపతి మనసును గాయపరిచిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

మిగతా 2 లో



## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్!

**శాసనసభ నుంచి కేటీఆర్, హరీశ్ సహా 22 మంది సస్పెండ్**

### సెషన్ మొత్తానికి సభ నుంచి వేటు

- శ్రీధర్‌బాబు తీర్మానానికి స్పీకర్ ఆమోదం
- నినాదాలతో సభకు ఆటంకమంటూ చర్య
- స్పీకర్‌ను కలువకుండా అడ్డుకున్న మార్షల్స్

2

శాసనసభ వర్షాకాల సమావేశాల్లో బీఆర్ఎస్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీకి చెందిన 22 మంది ఎమ్మెల్యేలపై సెషన్ మొత్తానికి సస్పెన్షన్ వేటు పడింది. కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు పార్టీ ఎమ్మెల్యేలందరినీ ప్రస్తుత సమావేశాలు ముగిసే వరకు సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

## దళితులు నడిచిన నేలను శుద్ధి చేస్తారా?

- ఎర్రవల్లి ఘటనపై సీఎం రేవంత్ ఆగ్రహం
- డప్పులతో నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు
- శుద్ధీకరణ చేయడం అమానవీయమని మండిపాటు
- ఫామ్‌హౌస్ వేదికగా కుట్రలు రచించారని ఆరోపణ
- ప్రజాస్వామ్య వ్యవస్థనే అవమానించారన్న సీఎం

2



## కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలపై కేసు

2

- మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదుతో నమోదు
- అసెంబ్లీ గేటు వద్ద ఘటనపై పోలీసుల చర్య
- సీసీటీవీ, వీడియోల పరిశీలనకు విజ్ఞప్తి
- సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో దర్యాప్తు





## మహిళా ఎమ్మెల్యేలను తోసింది సొంత నేతలే!

3

- వీడియోలు విడుదల చేసిన మంత్రి సీతక్క
- గంగుల, సుధీర్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు
- సబిత, సునీత, కోవ లక్ష్మిని నెట్టేశారని వ్యాఖ్య

## రైల్వే విస్తరణకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

- ఏడు రద్దీ కారిడార్లలో నాలుగు లైన్లు
- 11 వేల కోట్లతో మల్టీట్రాకింగ్ పనులు
- ఐదు రాష్ట్రాల్లోని 14 జిల్లాలకు ప్రయోజనం
- తెలుగు రాష్ట్రాలకూ భారీగా లబ్ధి

4



## మా ఆదేశాలనే ధిక్కరిస్తారా.. అంత ధైర్యం ఎలా వచ్చింది?

విద్యార్థికి నోటీసుపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- చర్యలు వద్దని చెప్పినా ఎలా ఇచ్చారని ప్రశ్న
- మేజిస్ట్రేట్ తీరుపై ధర్మాసనం మండిపాటు
- జిల్లా అధికారుల నుంచి వివరణ కోరనున్న కోర్టు

నోటీసును వెనక్కి తీసుకున్నట్లు వెల్లడి

4





# ఆయుష్ విద్యార్థులకు 'డబుల్' ధమాకా!

**హౌస్ సర్జన్లకు రూ.29,792**

**పీజీలకు రూ.74,482 స్టైఫండ్**

**భారీ పెంపుతో ప్రభుత్వం జీవో**

**అల్లోపతి మెడికోలతో సమానంగా చెల్లింపులు**

**మంత్రి దామోదర్‌కు విద్యార్థుల కృతజ్ఞతలు**

రాష్ట్రంలోని ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, నేచరోపతి (ఆయుష్) విభాగాల్లోని హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఆయుష్ మెడికోల స్టైఫండ్‌ను అల్లోపతి వైద్య విద్యార్థులతో సమానంగా భారీగా పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన వివరాల ప్రకారం హౌస్ సర్జన్లకు ఇప్పటివరకు నెలకు ఇస్తున్న రూ. 13,754 స్టైఫండ్‌ను రూ. 29,792 కు పెంచగా, పీజీ విద్యార్థుల స్టైఫండ్‌ను రూ. 34,385 నుంచి ఏకంగా రూ. 74,482కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం మధ్యాహ్నం సచివాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలసిన ఆయుష్ విద్యార్థులు, యువ వైద్యులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి విద్యార్థులకు పెంచిన స్టైఫండ్‌కు సంబంధించిన జీవో కాపీని స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన మంత్రి దామోదర్ రాజనర్సింహ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజంలో గుణాత్మక మార్పుకు విద్యే పునాది అని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం చదువుతో ఆగిపోకుండా ఆయుష్ వైద్య విధానాలపై శాస్త్రీయ పరిశోధనలు చేసి, కొత్త చికిత్సా పద్ధతులను ప్రపంచానికి పరిచయం చేయాలని పిలుపునిచ్చారు. గత రెండున్నరేళ్ల పాలనలో ఆయుష్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక విప్లవాత్మక చర్యలు తీసుకుందని మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 700 మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లు, 138 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకంతో పాటు సిద్దిపేట, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్ జిల్లాల్లో 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రులను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. అలాగే కరీంనగర్‌లో రూ. 15 కోట్ల వ్యయంతో మరొక 50 పడకల ఆయుష్ ఆసుపత్రి నిర్మాణం వేగంగా సాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా తమ స్టైఫండ్ పెంచకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యను గుర్తించి ఊరట కలిగించిందని విద్యార్థులు ఈ సందర్భంగా ఆవేదనను, సంతోషాన్ని పంచుకున్నారు. తమ విజ్ఞప్తిని ఆలకించి స్టైఫండ్ రెట్టింపు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆయుష్ విద్యార్థులు, డాక్టర్ల సంఘాల ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎరువుల పంపిణీ యాప్‌ను రద్దు చేయం

**ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసమే యాప్**

**రైతాంగ విస్తృత ప్రయోజనాలకై కొనసాగింపు**

**సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నాం..**

**శాసనమండలిలో మంత్రి తుమ్మల సమాధానం**



యూరియా, ఇతర సబ్సిడీ ఎరువులు నిజమైన రైతులకు పారదర్శకంగా అందాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన యాప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేసే ప్రసక్తే లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. బుధవారం శాసనమండలిలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నలకు మంత్రి సమగ్రంగా సమాధానమిచ్చారు. సాంకేతిక సమస్యల కారణంగా రైతులకు ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, సిగ్నల్స్ లేని ప్రాంతాల్లో స్మార్ట్‌ఫోన్లు లేని రైతుల కోసం కామన్ సర్వీస్ సెంటర్లు, మీ-సేవ కేంద్రాలు, రిటైల్ పాయింట్ల వద్ద వాలంటీర్ల ద్వారా ప్రత్యామ్నాయ బుకింగ్ సౌకర్యాలు కల్పించామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఈ డిజిటల్ విధానాన్ని ఆదర్శంగా తీసుకునే కేంద్ర ప్రభుత్వం 'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాప్'ను దేశవ్యాప్తంగా తెచ్చిందని, దానినే రాష్ట్రంలో సెప్టెంబర్ 2 నుంచి అమలు చేస్తున్నామని చెప్పారు. గతంలో కేటాయించిన యూరియా పక్కదారి పట్టడం, బ్లాక్ మార్కెటింగ్ జరగడం వంటి అక్రమాలకు చెక్ పెట్టడానికే ఈ మార్పు తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని, అంతర్జాతీయ పరిస్థితుల వల్ల దిగుమతుల్లో ఆలస్యమైనా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిల్వలను 23 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచామని చెప్పారు. కౌలు రైతులకు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువులు అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు.

# కుట్రధారులెవరైనా వదిలిపెట్టం!

మొదటి పేజీ తరువాయి

ఉసిగొల్పబడిన కొందరు వ్యక్తులు అధికారులపై దాడులకు పాల్పడటంతో పాటు సభాపతి స్థానాన్ని అవమానించేలా వ్యవహరించారని సీఎం ఆరోపించారు. స్పీకర్ తల్లిని సైతం అవమానించేలా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఇది యాదృచ్ఛికంగా జరిగిన ఘటన కాదని, ఒక పథకం ప్రకారం దురుద్దేశంతో జరిగిన చర్యగా భావిస్తున్నామని పేర్కొన్నారు. సభాపతి స్థానాన్ని అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలను దేశంపై జరిగిన ఉగ్రదాడులతో పోలుస్తూ సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నతమైన సభాపతి స్థానంపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని ఉపేక్షించలేమన్నారు.

**'తల్లిని అవమానించడం దారుణం'**

మన సమాజంలో మహిళకు అత్యున్నత స్థానం ఉందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. శక్తికి ప్రతీకగా అపరకాళి, భద్రకాళి అని.. దేశాన్ని భారతమాతగా, రాష్ట్రాన్ని తెలంగాణ తల్లిగా గౌరవించుకుంటామని చెప్పారు. అలాంటి తెలంగాణ గడ్డపై ఒక తల్లిని అవమానించేలా వ్యవహరించడం దారుణమన్నారు. సభాపతికి జరిగిన అవమానాన్ని ఒక వ్యక్తికి జరిగిన అవమానంగా మాత్రమే చూడలేమని, అది సమాజాన్ని అవమానించడమేనని వ్యాఖ్యానించారు. దోషులను తెలంగాణ సమాజం ఉపేక్షించదన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపేందుకు అనేక మార్గాలు ఉన్నాయని, కానీ వ్యక్తిగతంగా మనసును గాయపరిచే వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.

**'ప్రజా సమస్యల చర్చను అడ్డుకున్నారు'**

సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమైన శాసనసభ సమావేశాల్లో ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించాలని ప్రభుత్వం భావించిందని సీఎం తెలిపారు. విద్యారంగ సమస్యలు, ధరణిలో జరిగినట్లు ప్రభుత్వం ఆరోపిస్తున్న అక్రమాలు, 22--ఏ భూముల సమస్యలతో పాటు ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అయితే ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా ఉద్దేశపూర్వకంగా అడ్డుకునే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. సభను సజావుగా నిర్వహించేందుకు సభ్యులందరూ సహకరించాలని



కోరారు. "సభాపతి స్థానాన్ని అవమానించిన ఘటనతో పాటు సమావేశాల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలన్నింటిపైనా సమగ్ర విచారణ జరుగుతుంది. కుట్ర చేసినవారు, ఉసిగొల్పినవారు, అమలు చేసినవారు ఎవరైనా చట్టం ముందు బాధ్యత వహించాల్సిందే" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# దళితులు నడిచిన నేలను శుద్ధి చేస్తారా?

**ఎర్రవల్లి ఘటనపై సీఎం రేవంత్ ఆగ్రహం**

**డప్పులతో నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు**

**శుద్ధీకరణ అమానవీయమని మండిపాటు**

**ఫామ్‌హౌస్ వేదికగా కుట్రలు రచించారని ఆరోపణ**

**ప్రజాస్వామ్య వ్యవస్థనే అవమానించారన్న సీఎం**

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు జరిగిన అవమానంపై డప్పుల చప్పుళ్లతో ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపేందుకు ప్రయత్నించిన దళితుల పట్ల అవమానకరంగా వ్యవహరించడం అమానవీయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ సమీపంలో దళితులు నడిచిన ప్రదేశాన్ని బీఆర్ఎస్ నేతలు 'శుద్ధీకరణ' చేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. స్పీకర్‌కు జరిగిన అవమానాన్ని నిరసిస్తూ దళితులు డప్పులతో తమ ఆవేదనను వ్యక్తం చేసేందుకు ప్రయత్నించారని సీఎం పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, అలాంటి వారిని అవమానించేలా వ్యవహరించడం సమర్థనీయం కాదన్నారు. వారు నడిచిన ప్రదేశాన్ని శుద్ధీకరించారన్న ఘటనను తీవ్రంగా తప్పుబట్టారు. శాసనసభ కార్యకలాపాలను అడ్డుకోవాలనే దురుద్దేశంతో ఫామ్‌హౌస్‌ను వేదికగా చేసుకుని కుట్రలు రచించారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఉసిగొల్పబడిన కొందరు వ్యక్తులు సభాపతి స్థానాన్ని, ఆయన తల్లిని అవమానించేలా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఈ పరిణామాలు యాదృచ్ఛికంగా జరిగినవి కావని, ఒక పథకం ప్రకారమే చోటుచేసుకున్నాయని సీఎం ఆరోపించారు. సభాపతి స్థానాన్ని కించపరిచేలా వ్యవహరించడం ఒక వ్యక్తిని అవమానించడం కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థనే అవమానించడమని పేర్కొన్నారు. "దళితులు నడిచిన ప్రదేశాన్ని శుద్ధీకరించడమంటే వారి ఆత్మగౌరవాన్ని కించపరచడమే. ఇలాంటి వివక్షాపూరిత చర్యలకు తెలంగాణ సమాజంలో చోటుండకూడదు" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్!

**శాసనసభ నుంచి కేటీఆర్, హరీశ్ సహా 22 మంది సస్పెండ్**

**సెషన్ మొత్తానికి సభ నుంచి వేటు**

**శ్రీధర్‌బాబు తీర్మానానికి స్పీకర్ ఆమోదం**

**నినాదాలతో సభకు ఆటంకమంటూ చర్య**

**స్పీకర్‌ను కలిసేందుకు వెళ్లగా అడ్డుకున్న మార్షల్స్**



శాసనసభ వర్షాకాల సమావేశాల్లో బీఆర్ఎస్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీకి చెందిన 22 మంది ఎమ్మెల్యేలపై సెషన్ మొత్తానికి సస్పెన్షన్ వేటు పడింది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు పార్టీ ఎమ్మెల్యేలందరినీ ప్రస్తుత సమావేశాలు ముగిసే వరకు సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. మూడో రోజు సభ ప్రారంభమైన వెంటనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు 'వి వాంట్ జస్టిస్' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నారని పేర్కొంటూ వారిని సస్పెండ్ చేయాలని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి సభ ఆమోదం తెలపడంతో స్పీకర్ సస్పెన్షన్‌ను ప్రకటించారు.

**22 మందిపై ఒకేసారి వేటు**

కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, అనిల్ జాదవ్, కౌశిక్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, కోవ లక్ష్మి, మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, విజయుడు, కె.సంజయ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, కేపీ వివేకానందపై సస్పెన్షన్ వేటు పడింది. సస్పెన్షన్ అనంతరం స్పీకర్‌ను కలిసేందుకు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మార్షల్స్ అడ్డుకున్నట్లు సమాచారం.

**'సభాపతిని అవమానించడం సరికాదు'**

బీఆర్ఎస్ సభ్యుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. సభాపతి సూచనలు చేసినప్పుడు వాదనలకు దిగకుండా సభ సజావుగా నడిచేందుకు సహకరించాలని కోరారు. వెల్‌లోకి వచ్చి సభాపతిని సవాల్ చేసేలా వ్యవహరించడం సరికాదన్నారు. సభాపతి ఆత్మగౌరవానికి భంగం కలిగించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. స్పీకర్‌తో పాటు ఆయన తల్లిని అవమానించేలా వ్యాఖ్యలు చేశారని, అందుకే దళిత సంఘాలు నిరసనకు దిగాయని భట్టి పేర్కొన్నారు.

**'దొరతనం పోకడలను భరించం'**

ఎర్రవల్లిలో దళిత సంఘాల నిరసన అనంతరం వారు నడిచిన రోడ్డును పసుపు నీళ్లతో 'శుద్ధి' చేశారన్న ఘటనపైనా భట్టి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది దళితులను అవమానించడమేనని ఆరోపించారు. "న్యాయం కావాల్సింది బలహీనవర్గాలకు.. దళిత, గిరిజనులకు. బీఆర్ఎస్ చేతుల్లో అవమానానికి గురవుతున్న పేద ప్రజలకు న్యాయం జరగాలి" అని వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నేతల తీరును ప్రభుత్వం ఇప్పటివరకు సంయమనంతో భరిస్తోందని పేర్కొన్నారు. "దొరతనం పోకడలను భరించేందుకు తెలంగాణ సిద్ధంగా లేదు. సభాపతి స్థానాన్ని గౌరవిస్తూ ప్రజా సమస్యలపై చర్చించాలి" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలపై కేసు

**మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదుతో నమోదు**

**విధులకు ఆటంకం.. దుర్భాషలాడారని ఆరోపణ**

**అసెంబ్లీ గేటు వద్ద ఘటనపై పోలీసుల చర్య**

**సీసీటీవీ, వీడియోల పరిశీలనకు విజ్ఞప్తి**

**సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో దర్యాప్తు**



అసెంబ్లీ వద్ద మహిళా పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దుర్భాషలాడి, బెదిరించారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో సహా పలువురు ఆ పార్టీ నేతలపై సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అసెంబ్లీ గేట్ నంబర్--3 వద్ద సోమవారం చోటుచేసుకున్న ఘటనకు సంబంధించి మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ విధులకు ఆటంకం కలిగించారని, దుర్భాషలాడడంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డారని మహిళా పోలీసు సిబ్బంది ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. మహిళా పోలీసులను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని, తమ సమక్షంలో కొందరు టీషర్టులు విప్పి నిరసన తెలపడంతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యామని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు, వీడియోలు, ఫొటోలు, వైద్య రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. తోపులాటలో మహిళా పోలీసులను నెట్టారని, అనంతరం కొందరు పోలీసు సిబ్బంది వైద్య చికిత్స పొందారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనతో తమకు మానసిక వేదన, అవమానం కలిగిందని మహిళా పోలీసులు తెలిపినట్లు సమాచారం. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలిరోజు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ముద్రించిన నల్ల టీషర్టులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని గేటు వద్ద అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. తమను సభలోకి ఎందుకు అనుమతించడం లేదని హరీశ్‌రావు పోలీసులను ప్రశ్నించగా, టీషర్టులపై ఉన్న నినాదాలకు అనుమతి లేదని, స్పీకర్ ఆదేశాల మేరకే అడ్డుకుంటున్నామని పోలీసులు చెప్పినట్లు సమాచారం. దీంతో హరీశ్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు అక్కడే టీషర్టులు తీసేసి నిరసన కొనసాగించారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ నేతలకు మధ్య తోపులాట మరింత పెరిగింది. ఈ ఘటనలో కేటీఆర్, హరీశ్‌రావు, సుధీర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి సహా పలువురిపై కేసు నమోదైనట్లు పోలీసులు పేర్కొన్నారు. మహిళా పోలీసుల పట్ల అనుచితంగా వ్యవహరించారన్న ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో తాజాగా కేసు నమోదు కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే మహిళా పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు ప్రస్తుతం ఆరోపణల దశలోనే ఉన్నాయి. ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు, వీడియోలు, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం దర్యాప్తులో పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# మెడ్‌ప్లస్ ఫార్మసీలో భారీ డిస్కౌంట్

- మెడ్‌ప్లస్ ఫార్మసీలో భారీ డిస్కౌంట్.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 9.బత్తిని సత్యనారాయణ వలిగొండ, సెప్టెంబర్ 9: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని మెడ్‌ప్లస్ ఫార్మసీ ఆధ్వర్యంలో ప్రజలకు ప్రత్యేక డిస్కౌంట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. వలిగొండ మండల, పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ ప్రత్యేక ఆఫర్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.
మెడ్‌ప్లస్ ఫార్మసీలో లభించే పలు వస్తువులపై భారీ డిస్కౌంట్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కొన్ని ఎంపిక చేసిన ఉత్పత్తులపై సగానికి సగం వరకు డిస్కౌంట్ లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్ ప్రతి నెలలో రెండు రోజులు మాత్రమే అందుబాటులో ఉంటుందని చెప్పారు.
ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెడ్‌ప్లస్ ఫార్మసీ నిర్వాహకులు కోరారు. మందులు, ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన ఉత్పత్తులను కొనుగోలు చేసే వారికి ఈ ఆఫర్ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.
డిస్కౌంట్ వివరాలు, అందుబాటులో ఉన్న ఉత్పత్తుల కోసం ఫార్మసీ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. వలిగొండ మెయిన్ రోడ్డులోని మెడ్‌ప్లస్ ఫార్మసీని ప్రజలు సందర్శించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలను అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా మెడ్‌ప్లస్ ఫార్మసీ నిర్వాహకులు తెలిపారు.

# బీఆర్ఎస్ సర్పంచుల ముందస్తు అరెస్ట్

కొల్చారంలో 10 మంది సర్పంచులు అదుపులోకి.. సొంత పూచీకత్తుపై విడుదల




సి కె న్యూస్ కొల్చారం, సెప్టెంబర్ 9: మండలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసినట్లు సమాచారం. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దొడ్ల ఆంజనేయులుతో పాటు మరో ఎనిమిది మంది సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
మొత్తం 10 మంది సర్పంచులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడంతో మండలంలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఏదైనా ఆందోళన లేదా కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందన్న నేపథ్యంలోనే పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టినట్లు సమాచారం.అదుపులోకి తీసుకున్న సర్పంచులను అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు తెలిసింది. ఈ పరిణామంతో కొల్చారం మండలంలో బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ మొదలైంది.తమ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ముందస్తుగా అరెస్ట్ చేయడంపై బీఆర్ఎస్ నాయకులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. కాగా, ముందస్తు అరెస్టులకు సంబంధించి పోలీసుల నుంచి పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

# సామాజిక బాధ్యతను చాటిన ప్రజాకవి

- పుట్టుక నీది.. చావు నీది.. బతుకంతా దేశానిది
- కాళోజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం
- మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్





సి కె న్యూస్ మెదక్ జిల్లా సెప్టెంబర్ 9:ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సాహిత్య, సామాజిక సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పుట్టుక నీది.. చావు నీది.. బతుకంతా దేశానిది అంటూ కాళోజీ తన కవిత్వం ద్వారా ప్రతి ఒక్కరిలో దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించారని అన్నారు. ప్రజల సమస్యలను నిర్భయంగా తన రచనల్లో ప్రతిబింబిస్తూ ప్రజాకవిగా ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. కాళోజీ నారాయణరావు 1914 సెప్టెంబరు 9న జన్మించారని, సాహిత్య రంగంలో ఆయన చేసిన విశేష సేవలకు పద్మవిభూషణ్, సాహిత్య అకాడమీ అవార్డు తదితర ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయని ఎస్పీ తెలిపారు. ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు.
కాళోజీ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆయన రచనలు సమాజంలో చైతన్యం తీసుకురావడంలో ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్, సీఐ లు జర్జ్, సందీప్ రెడ్డి, ఆర్ఐ రామ కృష్ణ, ఎసై లు , సిబ్బంది పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ







- అసెంబ్లీ రగడకు కేసీఆరే సూత్రధారి: కాంగ్రెస్
- కేటీఆర్, హరీశ్‌రావు, తాతా మధు, నవీన్‌రెడ్డిలు పాత్రధారులు
- షాద్‌నగర్‌లో కాంగ్రెస్ భారీ ర్యాలీ.. బీఆర్ఎస్ నేతల దిష్టిబొమ్మల దహనం

సి కే న్యూస్ షాద్ నగర్ :సెప్టెంబర్ 9: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో చోటుచేసుకున్న వివాదాలకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆరే సూత్రధారి అని కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర గిరిజన ఆదివాసీ విభాగం కోఆర్డినేటర్ పి. రఘునాయక్ ఆరోపించారు. కేటీఆర్, హరీశ్‌రావు, తాతా మధు, నవీన్‌రెడ్డిలు ఇందులో పాత్రధారులుగా వ్యవహరించారని విమర్శించారు.బుధవారం షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, తాతా మధు తదితరుల దిష్టిబొమ్మలను దహనం చేసి, బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలు, మున్సిపాలిటీల నుంచి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా రఘునాయక్ మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలు సజావుగా సాగకుండా మొదటి రోజు నుంచే వివాదాలు సృష్టించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నించిందని ఆరోపించారు. సమావేశాలకు ముందు ఫామ్‌హౌస్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వ్యూహం రూపొందించి, మరుసటి రోజు అసెంబ్లీ గేటు వద్ద హంగామా చేశారని విమర్శించారు.మహిళా ఎమ్మెల్యేలను వివాదాల్లోకి లాగడం, మహిళా పోలీసులతో అనుచితంగా ప్రవర్తించడం వంటి ఘటనలు తీవ్రంగా ఖండించాల్సినవేనని అన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమని రఘునాయక్ అన్నారు. ఒక దళిత స్పీకర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం అసెంబ్లీ చరిత్రలో చీకటి అధ్యాయమని విమర్శించారు.కేసీఆర్‌ను మేల్కొలిపే కార్యక్రమం పేరుతో నిర్వహించిన 'వెయ్యి డప్పుల' కార్యక్రమంపై కూడా ఆయన స్పందించారు. మాదిగలు డప్పులు కొడితే ఫామ్‌హౌస్ చుట్టూ పసుపు నీళ్లు చల్లడం దళితులను అవమానించడమేనని ఆరోపించారు.
కాంగ్రెస్ పార్టీ ఎవరి చావునూ కోరుకోదని, "అందరూ బాగుండాలి.. అందులో మనం ఉండాలి" అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతుందని రఘునాయక్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి రాజకీయ రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు.ప్రతిపక్ష విమర్శలకు కాంగ్రెస్ భయపడదని, ప్రజలకు వాస్తవాలు తెలుసని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఎదుర్కోలేకనే కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు పరిమితమై రాజకీయ ఉద్రిక్తతలకు ఆజ్యం పోస్తున్నారని రఘునాయక్ విమర్శించారు.ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు విశాల శ్రావణ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, యువజన కాంగ్రెస్, గిరిజన విభాగం నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కాంగ్రెస్

# పొలం బడి కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరం



సి కె న్యూస్ మెదక్ జిల్లా కొల్చారం కూల్చారం : రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న "పొలం బడి" కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుంది .
మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించిన "పొలం బడి" కార్యక్రమంలో ఎంతో ఉపయోగపడుతుంది అని . డా. ప్రతాప్ రెడ్డి సైంటిస్ట్ క్విక్టునికి తెలిపారు.
ఈ సందర్భంగా డా. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించడం, అధిక దిగుబడులు సాధించేలా చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొని రైతులకు పంటల సాగు, ఎరువులు, ప్రకృతి వ్యవసాయం , నీటి యాజమాన్యం తదితర అంశాలపై సూచనలు అందిస్తారని తెలిపారు.

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు

అవసరానికి మించి ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా సరైన మోతాదులో ఎరువులు ఉపయోగించి అధిక దిగుబడులు సాధించే పద్ధతులను రైతులకు వివరించారు.
వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించే ఆధునిక సాగు పద్ధతులను పాటించడం ద్వారా సాగు ఖర్చును తగ్గించుకోవడంతో పాటు పంట దిగుబడిని, వ్యవసాయ ఆదాయాన్ని పెంచుకోవచ్చని చెప్పారు.

పంటలపై శాస్త్రీయ అవగాహన

రైతులకు వరి, ఇతర పంటల సాగులో కొత్త పద్ధతులు, ఆధునిక సాంకేతిక విధానాలపై శిక్షణ అందించారు.
క్షేత్రస్థాయిలో నిర్వహించే ఈ అవగాహన కార్యక్రమాల్లో ముఖ్యంగా:
- సమగ్ర సస్యరక్షణ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్
- నేల సారాన్ని పరిరక్షించడం
- జివన ఎరువుల సమర్ధ వినియోగం
- ప్రకృతి వ్యవసాయం
- నీటి యాజమాన్యం
- ఆధునిక సాగు పద్ధతులు
- సాగు ఖర్చులను తగ్గించే విధానాలు
- అధిక దిగుబడులు సాధించే పద్ధతులు

వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

'పొలం బడి" కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను నేర్చుకోవాలని సైంటిస్ట్ డా ప్రత రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు.
అధికారులు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం శిక్షణ కార్యక్రమాల్లో తప్పనిసరిగా పాల్గొనాలని తెలియచేసారు.
వ్యవసాయంలో అందుబాటులో ఉన్న వనరులను అవసరమైన మేరకు మాత్రమే వినియోగిస్తూ తక్కువ ఖర్చుతో అధిక వ్యవసాయ ఆదాయం సాధించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.
ఈ కార్యక్రమం 4 వారాల పాటు పంటల కాలంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

రైతు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సైంటిస్ట్ డా ప్రత రెడ్డి సూచించారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి . శ్వేతా కుమారి , ఆత్మ బ్లాక్ టెక్నికల్ మేనేజర్ మరియు అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ గౌతమి, గ్రామ సర్పంచ్,రైతులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముఖ్య సందేశం

శాస్త్రీయ వ్యవసాయం ? తక్కువ సాగు ఖర్చు ? అధిక దిగుబడి ? అధిక ఆదాయం ? రైతు ఆర్థిక అభివృద్ధి
"పొలం బడి" కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆచరించాలి.

# ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్
తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజా చైతన్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజా కవి, పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజి నారాయణరావు గారి జయంతి వేడుకలను జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, కాళోజి నారాయణరావు గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. తన కలంతో ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన కాళోజి సేవలను స్మరించుకుంటూ, తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పి. మౌనిక ఐపీఎస్, బి. సురేందర్ రావు, డీఎస్పీ కమతం ఇంద్ర వర్ధన్, స్పెషల్ బ్రాంచ్ సీఐ మోహన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, పోలీసు కార్యాలయం ఏవో శివకుమార్, సూపరింటెండెంట్లు సులోచన, సంజీవ్ కుమార్ పాటు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాల సమస్యలు పక్కన పెడితే, అధికార, ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేకు ప్రజలు బుద్ధి చెప్తారు,

- బిజెపి మండల అధ్యక్షులు ములుగు నాగేందర్ రెడ్డి



సెప్టెంబర్ 09 (సీ కే న్యూస్) చేగుంట
కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టి లు ప్రజా సమస్యలను గాలికొదిలేసి, కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వృధా చేస్తూ , వీధి నాటకాలు ఆడుతున్నాయని మసాయిపేట్ బిజెపి అధ్యక్షులు ములుగు నాగేందర్ రెడ్డి మండిపడ్డారు,అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమై మూడు రోజులు అవుతున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ వాళ్ళు తిట్టుకొనుడు తప్ప, ఏమీలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు , ఆ పార్టీల వైఖరిని చూసి తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని, వారు కేవలం స్టంట్ లు చేసుకుంటున్నారని, తప్ప ప్రజా సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు అని, ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా శాసనసభలో ఫీజు రీయంబర్స్మెంట్, 22ఏ, ఉద్యోగ సమస్యలు,యూరియా వంటి సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని అన్నారు ,

## తిరుమలాపురంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షూస్, సాక్స్‌ల పంపిణీ





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎడ్యుకేషనల్ కిట్స్ స్కీమ్'లో భాగంగా చింతకాని మండలం తిరుమలాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం ఉచితంగా బూట్లు (షూస్), సాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు విద్యార్థులకు స్వయంగా షూస్, సాక్స్‌లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థుల తరహాలో మెరుగైన రూపాన్ని, సౌకర్యాన్ని కల్పించాలనే ఉన్నతాశయంతో ప్రభుత్వం విద్యార్థుల పాదాల కొలతలకు అనుగుణంగా సరైన సైజులలో ఈ కిట్లను అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సామగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోగుల నాగమణి నరసింహారావు, ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఉపాధ్యాయులు ప్రీతం మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే -ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**సీతంపేట గ్రామంలో జవీ=ఖీ చెక్కులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ ఆళ్ళ మణి**



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు సీతంపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులు షైక్ ఖాసీం 40,000/-, పోలూరి నారాయణ -32,000/-, కొత్తపల్లి కవిత -22,000/- లకు,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి చేసిన గ్రామ సర్పంచ్ ఆళ్ల మణి - పానకాలరావు . ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి బసవయ్య,వార్డ్ మెంబర్ నారపోగు పెద్ద వెంకటేశ్వర్లు ,మాజీ ఎంపిటిసి నారపోగు యాకోబు, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మాధవరావు ,బయ్యన శుభాస్, పోలూరి శ్రీనివాసరావు, మాజీ వార్డ్ మెంబెర్స్ జక్కుల నాగేశ్వరావు, హుస్సేన్,కాటమనేని పుల్లయ్య,ఆళ్ల అజయ్, బూర వెంకట్రావు,ఇందిరమ్మ కమిటీ మెంబెర్ కాంపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారులి .

## పాతర్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షూస్, సాక్స్‌ల పంపిణీ



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.పాతర్లపాడు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు గౌరవ సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య ఆదేశాల మేరకు బుధవారం ఉచితంగా బూట్లు (షూస్), సాక్స్‌లను పంపిణీ చేశారు.లి

ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ దారెల్లి సురేష్ విద్యార్థులకు స్వయంగా షూస్, సాక్స్‌లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థుల తరహాలో మెరుగైన రూపాన్ని, సౌకర్యాన్ని కల్పించాలనే ఉన్నతాశయంతో ప్రభుత్వం విద్యార్థుల పాదాల కొలతలకు అనుగుణంగా సరైన సైజులలో ఈ కిట్లను అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సామగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖ తీఎజూ డాక్టర్ అచ్చయ్య ,పంగ గోపయ్య ,ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజయ్య ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకురాలు కుంజా కుసుమాంజలి సూర్య

సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (పతినిధి:దుర్గం మురళి కొత్తగూడ మండలం బత్తులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు/అభిమాని పాయిరి రాఘవేందర్ ఇటీవల అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందిన సంగతి విదితమే. రాఘవేందర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ నాయకురాలు కుంజా కుసుమాంజలి సూర్య, బుధవారం రోజు బత్తులపల్లిలోని వారి నివాసానికి చేరుకున్నారు.

?రాఘవేందర్ దశదిన కర్మల (పదో రోజు) కార్యక్రమంలో పాల్గొన్న కుంజా కుసుమాంజలి సూర్య, ముందుగా లిఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. రాఘవేందర్ మరణం ఆయన కుటుంబానికి తీరని లోటని, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీ తరఫున బాధిత కుటుంబానికి అన్ని వేళలా తగిన సహాయ సహకారాలు అందిస్తామని, ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు.

?ఈ కార్యక్రమంలో సర్ మండల ఇంచార్జ్ వజ్జ సారయ్య, రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి,సీనియర్ నాయకులు జాడి వెంకటేశ్వర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఈసం స్వామి,స్థానిక సర్పంచ్ ఈసం పుష్ప, పెనక సిరివెన్నల, వట్టం శ్రీను బాబు, యూత్ మండల అధ్యక్షులు చొప్పరి కుమార్, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ నోముల ప్రశాంత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్,



బుర్కా మల్లయ్య, నాలి బాలకృష్ణ,యాదగిరి కిరణ్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాఘవేందర్ కు నివాళులర్పించారు.

## మాస్ సీఎల్ కోసం దరఖాస్తు పంచాయతీ కార్యదర్శులు



తెలంగాణ ఎంప్లాయిస్

సెప్టెంబర్ 09 (సీ కే న్యూస్ చేగుంట :తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్రస్థాయి సమ్మె పోరాటానికి మద్దతుగా ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాలో పాల్గొనేందుకు చేగుంట మండల పంచాయతీ కార్యదర్శులు మూకుమ్మడి సెలవు (మాస్ సీఎల్) నోటీసును అందజేశారు. బుధవారం చేగుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో టి. చిన్నారెడ్డిని కలిసి ఈ మేరకు సమ్మె వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యోగ జేఏసీ చేస్తున్న పోరాటానికి సంపూర్ణ సంఘీభావం తెలుపుతూ, సెప్టెంబర్ 10న మండలంలోని కార్యదర్శులందరూ ఒకరోజు మాస్ క్యాజువల్ లీవ్ తీసుకుని హైదరాబాద్ తరలివెళ్తున్నట్లు తెలిపారు. ఈ సెలవును మంజూరు చేయాలని కోరుతూ మండల పరిధిలోని చేగుంట, వడియారం, కిష్టాపూర్, రుక్మాపూర్, పోతంశెట్టిపల్లి, పోలంపల్లి, చందాయిపేట్, గొల్లపల్లి, మక్కరాజ్‌పేట్, కరీంనగర్, పెద్దశివునూరు, కర్నాల్‌పల్లి, చిట్టోజీపల్లి , కొండాపూర్, ఇబ్రహీంపూర్, వల్లభాపూర్, అనంతసాగర్, రెడ్డిపల్లి, ఉల్లితిమ్మాయిపల్లి తదితర గ్రామ పంచాయతీల కార్యదర్శులు సంతకాలతో కూడిన మెమోను అధికారికీ అందజేశారు.

## కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తీవ్ర విమర్శలు

**విద్వేషం, విధ్వంస విధానాలతో కాంగ్రెస్ పాలన**





సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ సెప్టెంబర్ 09 2026: కాంగ్రెస్ ప్రభుత్వం విద్వేషం, విధ్వంస విధానాలతో పాలన సాగిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పువ్వాడ అజయ్‌కుమార్ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎదుర్కొంటున్న వైఫల్యాలు, ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిపై చర్చ జరగకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ నాయకులు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రజల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ వైఫల్యాలపై సమాధానం చెప్పకుండా కొత్త రాజకీయ అంశాలను తెరపైకి తీసుకురావడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ఆ అసంతృప్తిని కప్పిపుచ్చుకునేందుకే దృష్టి మళ్లించే రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఎన్ని డైవర్షన్ రాజకీయాలు చేసినా ప్రజలను తప్పుదోవ పట్టించడం సాధ్యం కాదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని, వాటిని ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు.

## వాగులో పడిన కారు.. తృటిలో తప్పిన ప్రాణాపాయం





**అంజనాపురం సమీపంలో ప్రమాదం..**

సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 09 2026: ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామ సమీపంలోని నిమ్మవాగు బ్రిడ్జిపై కారు అదుపుతప్పి వాగులో పల్టీలు కొట్టిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. బ్రిడ్జిపై ఉన్న గోతులను తప్పించబోయే క్రమంలో కారు అదుపుతప్పి వాగులో పడిపోయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి స్వల్ప గాయాలు కాగా, తృటిలో ప్రాణాపాయం తప్పింది.

స్థానికుల వివరాల ప్రకారం.. ఏన్కూరు నుంచి ఖమ్మం వైపు కారు వెళ్తుండగా అంజనాపురం గ్రామ సమీపంలోని నిమ్మవాగు బ్రిడ్జిపైకి చేరుకుంది. బ్రిడ్జిపై ఏర్పడిన గోతులను తప్పించుకునే క్రమంలో కారు అదుపుతప్పి బ్రిడ్జి పక్క నుంచి వాగులోకి దూసుకెళ్లి పల్టీలు కొట్టింది.

ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

అంజనాపురం సమీపంలోని నిమ్మవాగు బ్రిడ్జిపై గోతులు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎదురుగా వాహనాలు వచ్చిన సమయంలో గోతులను తప్పించుకునే క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బ్రిడ్జిపై ఏర్పడిన గోతులను వెంటనే పూడ్చి రహదారికి మరమ్మతులు చేపట్టి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## కాంగ్రెస్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై మధిర టౌన్ స్టేషన్లో బిఆర్ఎస్ ఫిర్యాదు

మధిర సెప్టెంబర్ 09(సికె న్యూస్)ప్రతినిధి. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర రావు మరణాన్ని బహిరంగంగా కోరుతూ హాని చేయటానికి ప్రేరేపించేలా వ్యాఖ్యల చేసిన ఎమ్మెల్యే శంకర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మధిర బిఆర్ఎస్ నాయకులు పల్లపోతు వెంకటేశ్వరావు, చిత్తారి నాగేశ్వరావు, అరిగే శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, చావా వేణు, వంకాయలపాటి నాగేశ్వరరావు, ఆళ్ల నాగబాబు, ప్యారి, చీధిరాల రాంబాబు, వేల్పుల శివ, వీర రాఘవరెడ్డి, బొగ్గుల వీరారెడ్డి, తదితరులు మధిర టౌన్ సిఐ రమేష్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి బహిరంగంగా చావుని కోరిన ఎమ్మెల్యే శంకర్ పై తక్షణమే





కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## సర్ హియరింగ్ కార్యక్రమంలో పాల్గొన్న దామరవంచ మాజీ ఎంపీటీసీ స్వాతి రవి నాయక్



సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (పతినిధి:దుర్గం మురళి గూడూరు మండలం దామరవంచ గ్రామంలో బుధవారం రోజు గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ూ×= ప్రక్రియ హియరింగ్ కార్యక్రమంలో దామరవంచ మాజీ ఎంపీటీసీ స్వాతి రవి నాయక్ గారు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా గూడూరు మండలం తహసిల్దార్ నాగ భవాని , ఆర్ఐ భరత్ కుమార్. సర్పంచ్ సుజాత సుదర్శన్, సర్పంచ్ బానోతు సుజాత శంకర్ పంచాయతీ కార్యదర్శి సుమన్ రెడ్డి, కళ్యాణి,దీూా సత్యనారాయణ, వెంకన్న మరియు గ్రామ పెద్దలు గ్రామ పంచాయతీ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పెన్షన్ దారుల, దరఖాస్తులు సిద్ధంగా ఉండాలి, ఎంపీడీవో టి. చిన్నారెడ్డి





సెప్టెంబర్ 09 (సీ కే న్యూస్)చేగుంట:చేగుంట మండల్ అన్ని గ్రామ పంచాయతీల్లో మంగళవారం వరకు ఆన్‌లైన్‌లో నమోదైన పెన్షన్ దారుల దరఖాస్తుల పరిశీలన నిమిత్తం విచారణ మండల అధికారులు క్షేత్రస్థాయికి వస్తున్నందున, దరఖాస్తు ఫారాలన్నీ అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సిద్ధంగా ఉంచాలని ఎంపీడీవో టి. చిన్నారెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వారోత్సవ సమీక్షా సమావేశంలో అధికారులతో కలిసి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కింద వీబీజీ రామ్‌జీ (విబిజి ఆర్) మరియు ఫామ్‌పాండ్ ఫార్మ్ పాండ్ పనులను నిబంధనల ప్రకారం వేగవంతంగా చేపట్టాలనే అంశంపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి. చిన్నారెడ్డితో పాటు ఎంపీవో ఎ. ప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ విజయ్, ఏఈ పీఆర్ అభినవ్ జాదవ్ నాయక్, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ దివ్యశ్రీ, ఏపీవో శ్వేత, చేగుంట మండల పరిధిలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు (టీఏలు), ఫీల్డ్ అసిస్టెంట్లు (ఎఫ్ఏలు) తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో

- రేపు ఉదయానికి మధిర ఎర్రుపాలెం మండలాలకు సాగర్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు రాక
- మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర సెప్టెంబర్ 09(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర,ఎర్రుపాలెం మండల రైతులకు శుభవార్త.ఎలినినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని

నాగార్జునసాగర్ ఆయకట్టుఅయిన రెండవ జోన్ లో ఉన్నటువంటి మధిర,ఎర్రుపాలెం మండలాలకు మధిర బ్రాంచ్ కెనాల్ ద్వారా మధిర మండలం,నిదానపురం మేజర్ ద్వారా మధిర,ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు ఇచ్చుట కొరకు రైతుల విజ్ఞప్తి మేరకు ఆదివారం రాత్రి ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లగా అందుకుగాను వెంటనే స్పందించి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చినారు.మరో 20 గంటల్లో మధిర ఎర్రుపాలెం మండలాలకు సాగర్ జలాలు వస్తాయని ఒక ప్రకటనలో చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు.

# కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని, సెప్టెంబర్ 9:తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారి బహిరంగ మరణాన్ని కోరుతూ వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ శంకరయ్యతో పాటు ఇతర నాయకులు, వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ చింతకాని మండల టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చింతకాని పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం సమర్పించారు.

మధిర టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి కమల్ రాజు గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ప్రజా జీవితంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేతపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని, బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు సంయమనం పాటించాలని వారు పేర్కొన్నారు. సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు నాయకులు మంకెన రమేష్, నాగులవంచ పీఏసీఎస్ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, మాజీ చింతకాని ఎంపీపీ పొనుగోటి రత్నాకర్, మాజీ టీఆర్ఎస్ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మండల రైతు బంధు నాయకులు గడ్డం శ్రీనివాసరావు, పాతర్లపాడు టీఆర్ఎస్ నాయకులు తుమ్మలపల్లి శ్రీనివాసరావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ດ

# విద్యార్థులకు షూస్స్ పంపిణీ చేసిన సర్పంచ్ పర్చ రామచంద్రరావు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలంలోని చిన్నమండవ గ్రామంలో ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షూస్స్ ను చిన్నమండవ గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల వసంత, అంజిత్ ఖాన్ నాగేశ్వరరావు, పూర్ణచంద్రరావు , కిషన్ పాల్గొన్నారు..

# విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ మంజూరిలో ప్రభుత్వ అలసత్వం.
- ఈనెల 19న ఖమ్మంలో జరిగే ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి
- ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ




**మధిర సెప్టెంబర్ 09(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర :విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ల మంజూరీలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ విమర్శించారు. బుధవారం మధిరలో పట్నంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ భవన్లో ఏఐఎస్ఎఫ్ మధిర మండల మహాసభను ఘనంగా నిర్వహించారు. ముందుగా మధిర పట్టణంలోని వైయస్సార్ విగ్రహం నుండి ఆర్ వి కాంప్లెక్స్ మీదగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఎంప్లాయిస్ యూనియన్ భవన్ వరకు విద్యార్థులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా ఏఐఎస్ఎస్ శ్వేతా అరుణ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడపల్లి లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల్లో సమస్యలు విలయ తాండవం చేస్తుంటే ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా ప్రైవేట్ విద్యా రంగాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో కనీస వసతులు లేక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు గురవుతున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన దుయ్యబట్టారు. తక్షణమే సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలని లేనిపక్షంలో మంత్రుల క్యాంప్ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 19న ఖమ్మంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా , ఉగ్గం సురేష్ జిల్లా నాయకులు ఎంగల ఉజ్వల చరణ్ ఏఐఎస్ఎఫ్ మధిర మండల కన్వీనర్ కళ్లెం అశోక్ మండల నాయకులు ముదుపల్లి గోపి ఎన్ వెంకటేశ్వర్లు ముఖేష్ ఆకాష్ లక్ష్మణ రాజు యశ్వంత్ అక్షిత సత్య నందిని ప్రియాంక గోపి శ్రీ జెస్సి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**కాలోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచ లో తెలంగాణ భాష దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు మాట్లాడుతూ కాలోజితెలంగాణ కోసం భాష కోసం కృషి చేశారని. అన్యాయం ఎదిరించిన వాడు నా మిత్రుడు అని మాతృ భాషను గౌరవించాలని . తెలుగు భాష అమ్మ భాష లాంటి దానిని ఆదరిస్తూ మన అభివృద్ధికి ఇతర భాషను కూడా నేర్చుకోవాలని సూచించారు.

కళాశాల తెలుగు అధ్యాపకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ మాతృభాష మమకారం అమ్మ ప్రేమ వంటిదని తెలుగు భాష గౌరవించాలని సూచించారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లయ్య మాట్లాడుతూ కాలోజీ నారాయణరావు ని

పద్మ విభూషణ్ బిరుదుతో భారత ప్రభుత్వం సత్కరించిందని .ఆయన జయంతిని తెలంగాణ మాతృభాషా దినోత్సవం జరుపుకోవడం మన అదృష్టమని .

అన్యాయం ఎదిరించినవాడు మాకు మిత్రుడని. అన్యాయమంతమందిస్తే నాకు ముక్తి ప్రాప్తి అని నా గొడవలో పేర్కొన్నాడని ప్రకటించి మాతృభాషపై ఉన్న మమకారాన్ని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వరప్రసాద్ ఆయుబ్ కృష్ణార్జున రావు అల్లు విజయ్ వెంకటరెడ్డి రాంబాబు నాగే శ్వరరావు ఐలేశ్వర్ ఉష వేణు చరణ్ యశోద కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా కాళోజీ జయంతి, తెలంగాణ భాషా దినోత్సవం వేడుక,

మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చంద్రకళ అధ్వర్యంలో



**సెప్టెంబర్ 09 (సీ కే న్యూస్) చేగుంట**

చేగుంట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో కాళోజీ జన్మదిన వేడుకలు మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించి వారు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ప్రిన్సిపల్ చంద్రకళ మాట్లాడుతూ,కాళోజీ నారాయణరావు (1914 సెప్టెంబర్ 9 – 2002 నవంబర్ 13) వరంగల్ వీరుడు, ప్రజాకవి. పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది, అని నినదించిన మహనీయుడు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడాడు. తెలుగు, హిందీ, మరాఠీ, ఉర్దూ భాషల్లో రాశాడు. పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత.కాళోజీ జయంతి రోజున సెప్టెంబర్ 9ని తెలంగాణ భాషా దినోత్సవం గా ప్రకటించారు. ప్రతి స్కూల్ లో ఈరోజు ప్రభుత్వ ఆదేశాలతో వ్యాసరచన, వక్తృత్వ, కవితా పోటీలు పెడతారు. అందులో గెలిచిన పిల్లలకు కాళోజీ సాహిత్య పురస్కారం అందిస్తూ ఉంటారని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థినీలు విద్యార్థులు పాల్గొన్నారు,

# విశ్వనాధపురంలో మహిళా సమాఖ్య డబ్బులపై గందరగోళం

- రూ.10 లక్షల వరకు గోల్‌మాల్ జరిగిందంటూ ఆరోపణలు.. నిధులకు సమాధానం చెప్పాలన్న సర్పంచ్ శ్రీలత
- గ్రామ మహిళలకు న్యాయం చేయాలి.. అధికారుల తక్షణ స్పందన అవసరం



**షాద్నగర్ నియోజకవర్గ కొందుర్గు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 09:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొందుర్గు: మండలంలోని విశ్వనాధపురం గ్రామంలో మహిళా సమాఖ్య నిధులకు సంబంధించి గందరగోళం నెలకొంది. సుమారు రూ.10 లక్షల వరకు నిధులు గోల్‌మాల్ అయ్యాయని మహిళలు ఆరోపిస్తూ, గత రెండు రోజులుగా గ్రామ కూడలిలో తమకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళా సమాఖ్యకు సంబంధించిన నిధుల లావాదేవీలపై సంబంధిత యూవా పూర్తి వివరాలు వెల్లడించి, నిధులకు లెక్కలు చెప్పాలని గ్రామ సర్పంచ్ శ్రీలత డిమాండ్ చేశారు. మహిళల డబ్బులకు సంబంధించి అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని ఆమె కోరారు. గ్రామ మహిళలకు న్యాయం జరగాలి.. మహిళా సమాఖ్య నిధులు ఎక్కడికి వెళ్లాయో స్పష్టత రావాలి అని సర్పంచ్ శ్రీలత అన్నారు. నిధుల విషయంలో అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, మహిళలకు నష్టం జరిగినట్లయితే వారి డబ్బులు తిరిగి ఇప్పించాలని ఆమె డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా మహిళలు గ్రామ కూడలిలో తమ సమస్య పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం బాధాకరమని సర్పంచ్ శ్రీలత పేర్కొన్నారు. మహిళల ఆవేదనను అధికారులు ఇకనైనా పట్టించుకుని తక్షణమే విచారణ చేపట్టి నిజానిజాలను బయటపెట్టాలని ఆమె కోరారు. "మహిళల కష్టార్జిత డబ్బులకు లెక్కలు చెప్పాలి. నిధుల విషయంలో ఎవరి బాధ్యత ఉందో తేల్చాలి. గ్రామ మహిళలకు న్యాయం జరిగేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి" అని సర్పంచ్ శ్రీలత డిమాండ్ చేశారు

# అర్హులైన పేదలకు పార్టీలు అతీతంగాఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు
గుగులోతు కృష్ణ నాయక్

**గరిడేపల్లి: సి కే న్యూస్ ప్రతినిధిసందీప్ నాయక్ గుగులోతు** మండలవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిజమైన అర్హులైన పేదలకే ఇళ్లు మంజూరు చేయాలని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారికి ప్రాధాన్యత కల్పించాలని ఆయన కొన్ని కొన్ని గ్రామాల్లో ఆ పార్టీ వారు ఈ పార్టీ వారు అని వారికి మేము ఇల్లు ఇవ్వమని అంటున్నారు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వంలో పార్టీల అతీతంగా సంక్షేమ పథకాలు అందజేశామని వారు అన్నారు అర్హులకు ఇవ్వని పక్షంలో ఉద్యమాలు, ధర్నాలు రాస్తూ రుకలో చేస్తామని కోరారు లబ్ధిదారుల ఎంపికలో కుటుంబ ఆర్థిక పరిస్థితి, వ్యవసాయ భూమి, ఇతర ఆస్తులు, ఆదాయ వనరులను పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని అన్నారు. అర్హత లేని వారికి ఇళ్లు మంజూరు కాకుండా, వాస్తవంగా ఇల్లు అవసరమైన పేద కుటుంబాలను గుర్తించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, అర్హత ప్రమాణాలను పూర్తిగా పరిశీలించిన అనంతరం బహిరంగంగా తుది జాబితాను ప్రకటించాలని కృష్ణ నాయక్ కోరారు. నిజమైన పేదలకు అన్యాయం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# పెద్దతాండ పాఠశాలలో సమస్యలపై సర్పంచ్ ఫైర్...

**మల్దకల్ సెప్టెంబర్ 08:**
ఉపాధ్యాయుల సమయపాలన, మధ్యాహ్న భోజనంపై సర్వసభ్య సమావేశంలో ఫిర్యాదు
మండలంలోని పెద్దతాండ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై పెద్దతాండ సర్పంచ్ నార్య నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మల్దకల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాఠశాలలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.
సర్పంచ్ నార్య నాయక్ మాట్లాడుతూ.. పాఠశాలకు ఉపాధ్యాయులు నిర్ణీత సమయానికి రావడం లేదని, ఉదయం విద్యార్థులతో ప్రార్థన కార్యక్రమం కూడా సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపించారు. దీంతో విద్యార్థులు ఉపాధ్యాయుల కోసం పాఠశాల బయట వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.
అలాగే పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటే వారికి గిట్టుబాటు కావడం లేదని వంట వారు తెలియజేస్తున్నారనీ ఆరోపించారు. ఈ విషయాలను మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) జి. సురేష్ దృష్టికి తీసుకు రావడం జరిగిందని తెలిపారు. దానికి జవాబుగా ఇంతకు ముందు పాఠశాలను సెప్టెంబర్ 2వ తేదీన ప్రార్థనా సమయానికి పాఠశాలను సందర్శించడం జరిగిందని అన్ని విషయాలను ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల విద్యా



సామర్థ్యాలను పరీక్షించడం జరిగిందని ఇంతకు ముందు పాఠశాలకు ఆలస్యంగా వచ్చిన ప్రదానోపాధ్యాయులకు మెమో కూడా ఇవ్వడం జరిగిందని , ఏ ఉపాధ్యాయుడు విధులు నిర్లక్ష్యం చేసినా వారిపై తప్పక చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని చెబుతున్నప్పటికీ పెద్దతాండ పాఠశాలలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. పాఠశాల భవనంలో పెచ్చులు ఊడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, విద్యార్థుల భద్రతకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడకముందే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇకపై కూడా ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా విధులకు ఆలస్యంగా హాజరవుతుంటే జిల్లా కలెక్టర్‌కు నేరుగా ఫిర్యాదు చేస్తానని సర్పంచ్ నార్య నాయక్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విద్యా వ్యవస్థలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# పాత్రికేయునీ జన్మదిన వేడుకలు



**సెప్టెంబర్ 09 సీ కే న్యూస్ చేగుంట :** చేగుంట పట్టణ కేంద్రంలో 95 న్యూస్ పాత్రికేయుడు చిక్కుడు మహేష్ జన్మదిన వేడుకలను స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బుధవారం నిర్వహించి వారిని శాలువతో సత్కరించారు, ఈ సందర్భంగా జర్నలిస్టు మాట్లాడుతూ మండలం లొ జర్నలిజం రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేగుంట జర్నలిస్టులు, మొజామిల్, కొండి శ్రీనివాస్, సతీష్, సబ్బని శ్రవణ్, ప్రకాష్, లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు శంబుని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన్ జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

గృహనిర్మాణ పథకం ద్వారా రూ.5 లక్షలు మంజూరు చేయాలి



**హుజూర్‌నగర్ సి కే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగు లోతు** పట్టణంలోని ఫణిగిరి రామస్వామి గుట్టవద్ద గత ప్రభుత్వ హాయంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్ల స్థలాలకు పొజిషన్ ఇచ్చి గృహనిర్మాణ పథకం ద్వారా రూ 5 లక్షల నిధుల కేటాయింపు చేయాలని కోరుతూ తహసిల్దార్ బండా కవిత మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ కమిషనర్ కే సతీష్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎటువంటి జీత భత్యాలు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ విషయమై రాష్ట్ర నీటి పారుదల ఫౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలుస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ప్రింట్ మీడియా ఎలక్ట్రానికి మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## చిన్నమండవ పాఠశాల ఉపాధ్యాయునికి సన్మానం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు సరిగమ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉపాధ్యాయుల సన్మానంలో చింతకాని మండలం
చిన్నమండవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు మోదుగు నాగేశ్వరరావు గారికి ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ శ్రీ ఏనుగుల రాకేష్ రెడ్డి గారు ఘనంగా శాలువతో సత్కరించి మోమెంటో ను ప్రశంస పత్రం బహూకరించారు.. ఈ సందర్భంగా ఉపాధ్యాయు మోదుగు నాగేశ్వరరావు సర్పంచ్ పర్చ రామచంద్రరావు గ్రామస్తులు అభినందించారు..

## మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావును కలిసిన,

- బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,
- సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంపై చర్చ,

**,షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 09:** మాజీ గవర్నర్ శ్రీ సిహెచ్ విద్యాసాగర్ రావు గారిని తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, బంగారు శ్రుతి రవీందర్ రావు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా తెలంగాణ విమోచనం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం విమోచన పోరాటంలో సామాన్య ప్రజల పాత్ర తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు హైదరాబాద్ సంస్థాన విమోచనం కోసం జాతీయవాదులు చేసిన పోరాటం వారి త్యాగాలను స్మరించుకోవడంతో పాటు తెలంగాణ విమోచన చరిత్రను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకతపై చర్చ జరిగింది సెప్టెంబర్ 12న స్టాలిన్ కాలేజీలో నిర్వహించనున్న



మేధావుల సమావేశానికి మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఆహ్వానించారు తెలంగాణ విమోచన ఉద్యమానికి శ్రీ విద్యాసాగర్ రావు గారు 1998లో విమోచన దినోత్సవంగా సెప్టెంబర్‌ను నిర్వహించాలని ఉద్యమాన్ని బీజేపీ ప్రారంభించిందని గుర్తు చేశారు బీజేపీ సుదీర్ఘ పోరాటం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చిందని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చడం లేదని అన్నారు.

## బాల్యవివాహాలు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు.



**సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ
సెప్టెంబర్ 09, బాల్యవివాహాలు నిర్వహించిన మరియు సహకరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు సూచించారు. బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవం గా ఐక్యరాజ్యసమితి ప్రతిపాదించిన నవంబర్ 27వ తారీకు ను పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ సభ్యులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎవరైనా బాల్యవివాహాలు చేసిన సహకరించిన వారిపై బాల్య వివాహ నిరోధక చట్టం మరియు పోక్సో యాక్ట్ కూడా విధించబడుతుందని తెలిపారు. బాల్యవివాహాలు జిల్లాలో ఎక్కడైనా జరుగుతున్నట్టు సమాచారం తెలిసినట్లయితే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా జస్ట్ రైట్స్ వారికి తెలియజేయాలని కోరారు, ఈ కార్యక్రమానికి ఎయిడ్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ సభ్యులు మోహన్ మాన్సింగ్ రవిచంద్ర నాగేంద్రబాబు మౌనిక పాల్గొన్నారు.

## చింతకాని మండలంలో 9వ జాతీయ పోషణ మాసం ప్రారంభం



- తొలి రోజు కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాల్లో భాగంగా తొలి రోజు కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర సంక్షేమ సేవల గురించి వివరించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని, తల్లిదండ్రులు పిల్లలకు సమతుల్య ఆహారం అందించడంతో పాటు అంగన్వాడీ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే ప్రీ-స్కూల్ విద్య ప్రాముఖ్యతపై కూడా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో.. ఉప సర్పంచ్ కోలా ఉమారాణి, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, సామాజిక ఆరోగ్య అధికారి దేవా, వార్డు సభ్యులు కిలారు బాబురావు, వేముల కొండలరావు, ఏఎన్ఎం రజినీ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ బీజేపీ కార్యాలయంలో అత్తాపూర్ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 09** షాద్‌నగర్: షాద్‌నగర్ బీజేపీ పార్టీ కార్యాలయంలో కొత్తూరు మండల బీజేపీ అధ్యక్షుడు అత్తాపూర్ మహేందర్ రెడ్డిజన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఆయన చేస్తున్న కృషిని నాయకులు అభినందించారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత చురుకుగా పనిచేస్తూ, పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఈసునాతి శ్రీనివాస్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మోహన్ సింగ్ నాయక్, ధార్మిక సెల్ తాలూకా కన్వీనర్ పసుల నర్సింహ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్, బీజేపీ కొందుర్గ్ మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంత రెడ్డి, హాజపల్లి ఉపసర్పంచ్ గంగాధర్, బీజేపీ నాయకులు సుధాకర్ అప్ప, బాల్ రెడ్డి, బీజేపీ యువ నాయకుడు కృష్ణ యాదవ్, రాఘవేందర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలోజి ఆశయాలు విద్యార్థులకు స్ఫూర్తి



**సికే న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** టేకులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వాగొడ్డు తండాలో తెలంగాణ ప్రజాకవి కాలోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మ నాయక్ మాట్లాడుతూ కాలోజి నారాయణరావు జీవితం, సాహిత్య సేవలు, తెలంగాణ భాషా సంస్కృతి పరిరక్షణలో ఆయన చేసిన కృషి గురించి విద్యార్థులకు వివరించారు. ప్రజల సమస్యలను తన రచనల ద్వారా సమాజానికి తెలియజేసి, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన మహనీయుడిగా కాలోజి చిరస్థాయిగా నిలిచారని అన్నారు.
తెలంగాణ భాష మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రతి ఒక్కరూ తమ మాతృభాషను ప్రేమించి, గౌరవించాలని సూచించారు. విద్యార్థులు తెలుగు భాషపై మక్కువ పెంచుకుని, పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, కాలోజి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని మంచి పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా విద్యార్థులకు తెలంగాణ భాషా దినో

## ఆపదలో ఉన్న క్లాస్ మెంట్ కుటుంబానికి పూర్వం విద్యార్థులు చేయూత

- జై భీమ్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి

**గరిడేపల్లి సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**
స్నేహానికి నిజమైన అర్థం చెప్పారు గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. కలిసి చదువుకోవడమే కాదు, కష్టాల్లో ఆదుకోవడమే నిజమైన స్నేహమని నిరూపించారు.
గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు తమతో చదువుకున్న తోటి విద్యార్థిని మర్రి శ్రీదేవికి అండగా నిలిచారు.
శ్రీదేవి గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో పదవ తరగతి వరకు చదివి, దిర్శించర్ల గ్రామానికి చెందిన పంగ సైదులును వివాహం చేసుకున్నారు. ఎంతో ఆనందంగా,అన్యోన్యంగా సాగుతున్న వారి జీవితంలో అనుకోని దుర్ఘటన జరిగింది. భర్త సైదులు అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది.
విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు చలించిపోయారు. తోటి మిత్రురాలికి ధైర్యం చెప్పి, తామున్నామనే భరోసా ఇచ్చారు. అందరూ తలా కొంత రూ. 22,500 నగదును సేకరించి, ఆమె కూతురు పేరు మీద డిపాజిట్ చేశారు.
తమను మర్చిపోకుండా ఆపదలో ఆదుకున్న బాల్య మిత్రులకు శ్రీదేవి కృతజ్ఞతలు తెలిపారు. వారు అందించిన ఆర్థిక సాయాన్ని పిల్లల చదువులకు ఉపయోగిస్తానని తెలిపారు. కష్టకాలంలో ఆదుకున్న స్నేహితులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.



## గోలియాతండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ



**సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** టేకులపల్లి మండల పరిధిలోని గోలియాతండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, వాటి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మిస్తున్న బాత్రూమ్‌లను, ఆర్‌వోఆర్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి, వాటి వినియోగం, నిర్వహణకు సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాత్రూమ్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి సూచించారు. పనులు ఆలస్యం చేస్తే ఈ విషయాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లాల్సి వస్తుందని కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు. అనంతరం పాఠశాలలోని స్టోర్‌ను తనిఖీ చేసి, స్టోర్ తాళాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సామగ్రి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం, స్వచ్ఛమైన తాగునీరు, అవసరమైన మౌలిక సదుపాయాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా విద్యార్థుల సౌకర్యాలకు ప్రాధాన్యం ఇవ్

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**సి కే న్యూస్,పాలకుర్తి :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మేటేడు గ్రామ శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. గ్రామానికి చెందిన గౌడ్ కులస్తుడు చీకటి శ్రీను (పేరు)గా మృతుడిని పోలీసులు గుర్తించారు. గ్రామ శివారులో రహదారిపై వెళ్తున్న శ్రీనును గుర్తుతెలియని వాహనం ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతి



చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం అనంతరం వాహనం ఆగకుండా వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న తొర్రూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తొర్రూరు లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు పరిసర ప్రాంతాల్లో వివరాలు సేకరిస్తూ దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యులు చీకటి యశోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తొర్రూరు ఎస్సై మహేందర్ రెడ్డి తెలిపారు.ం

## రాయపూడి ధనలక్ష్మికి ఘన నివాళి.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన వెంకట్రామ జువెలర్స్ అధినేత రాయపూడి వెంకట రామారావు మాతృమూర్తి రాయపూడి ధనలక్ష్మి మృతికి మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. ధనలక్ష్మి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన అంబటి వెంకటేశ్వరరావు, ధనలక్ష్మి మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు.




ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, కొమ్మినేని వెంకటేశ్వరరావు, సామినేని బాబురావు, నన్నాక అప్పారావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయి

- నలుగురు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి
- పదోన్నతి చిహ్నాన్ని అలంకరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్** జిల్లాకు చెందిన నలుగురు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పదోన్నతి పొందిన సిబ్బంది భుజస్కంధాలపై పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినందనలు తెలిపారు.

పదోన్నతి పొందిన వారిలో జె. మహేందర్ -- వన్‌టౌన్, ఎం. దేవీదాస్ -- గుడిహత్నూర్ ఇద్దరు అధికారులు నిర్మల్ జిల్లాకు,

జె. రమేష్ -- నేరడిగొండ, ఎం.ఎ. కరీం -- తలమడుగు ఇద్దరు అధికారులు జగిత్యాల జిల్లాకు బదిలీ అయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయని, విధి నిర్వహణలో మరింత నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పదోన్నతి పొందిన అధికారులు తమ తదుపరి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సిసి కొండరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా వీబీ --జి రామ్ జి గ్రామీణ ఉపాధి పథకం.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో వీబీ --జి రామ్ జి గ్రామీణ ఉపాధి పథకంపై గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల టెక్నికల్ అసిస్టెంట్ వై. కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వై. కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో నీటి సంరక్షణ, వ్యవసాయ అభివృద్ధి, పశుపోషణ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి పథకం ద్వారా పనులు చేపట్టవచ్చని తెలిపారు. రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కుంటలు, ఇంకుడు గుంతలు, గేదెల షెడ్లు, కోళ్ల ఫారం షెడ్లు, పండ్ల తోటలు, నర్సరీలు, మొక్కల పెంపకం వంటి పనులను ప్రభుత్వ నిబంధనలు, అర్హతలకు అనుగుణంగా చేపట్టే అవకాశం ఉందని వివరించారు. నీటి నిల్వలను పెంచడం, భూసారాన్ని మెరుగుపరచడం, వ్యవసాయానికి తోడ్పడే శాశ్వత ఆస్తులను కల్పించడం పథకం ముఖ్య ఉద్దేశ్యాలలో భాగమని తెలిపారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి గ్రామసభలో ప్రతిపాదనలు



రూపొందించుకోవాలని సూచించారు. సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ పథకం ద్వారా గ్రామానికి, రైతులకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులైన రైతులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోగుల నాగమణి నరసింహారావు, గ్రామ సెక్రటరీ కొండపల్లి ఉమారాణి, వార్డు సభ్యుడు దారెల్లి సురేష్, రైతులు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒకే పేర్లతో.. ఒకరి కళ్యాణ లక్ష్మి చెక్కు మరొకరికి



- ఒకే పేర్లతో.. ఒకరి చెక్కు మరొకరికి!
- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో గందరగోళం
- మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అసలైన లబ్ధిదారులు
- డబ్బులు తిరిగి ఇప్పించి న్యాయం చేస్తామన్న తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్

**సీకే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, సెప్టెంబర్ 09:** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన ఆర్థిక సహాయ చెక్కుల పంపిణీలో రెవెన్యూ సిబ్బంది చేసిన తప్పిదం కారణంగా ఒకరి చెక్కును మరొకరికి అందించిన ఘటన పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇద్దరు లబ్ధిదారుల పేర్లు ఒకేలా ఉండటంతో గుర్తింపు వివరాలను సరిగా పరిశీలించకుండానే చెక్కు పంపిణీ చేసినట్లు అధికారులు గుర్తించారు. దీంతో అసలైన లబ్ధిదారులు గత మూడు నెలలుగా తమకు రావాల్సిన ఆర్థిక సాయం కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పెద్దేముల్ మండలం పాషాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంసింగ్ తండాకు చెందిన రాథోడ్ శాంతిబాయి, గేమ్యా దంపతులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. వీరి 3వ కుమార్తె రాథోడ్ సునీతకు గత ఏడాది మే 18న వివాహం జరిపించారు. అనంతరం ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సాయం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో జూన్ 4, 2026న తాండూరు ఎమ్మెల్యే కొంతమంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మిగిలిన లబ్ధిదారులకు పెద్దేముల్ రెవెన్యూ అధికారులు చెక్కులు అందజేశారు. అయితే రాంసింగ్ తండాకు చెందిన రాథోడ్ శాంతిబాయి పేరుతో ఉన్న చెక్కును, అదే పేరుతో అనగా రాథోడ్ శాంతా బాయి పేరుతో ఉన్న మరో లబ్ధిదారురాలికి అధికారులు అందజేసినట్లు బాధిత కుటుంబం ఆరోపిస్తోంది.

### మూడు నెలలుగా ఎదురుచూపులు

తమకు రావాల్సిన చెక్కు అందకపోవడంతో రాథోడ్ శాంతిబాయి, గేమ్యా దంపతులు పలుమార్లు పెద్దేముల్ రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించారు. అయినప్పటికీ చెక్కు అందలేదు. దీంతో తాండూరు ఆర్డీఓ కార్యాలయాన్ని సంప్రదించగా, రికార్డుల ప్రకారం తమకు ఇప్పటికే చెక్కు జారీ అయినట్లు అధికారులు తెలిపారు. దీంతో అనుమానం వచ్చిన లబ్ధిదారులు బ్యాంకు స్టేట్‌మెంట్‌ను పరిశీలించగా, తమ పేరుతో మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సొమ్ము వేరే ఆమె ఖాతా ద్వారా డ్రా అయిన విషయం వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని పెద్దేముల్ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అసలు విషయం బయటపడింది.

### పేర్లు ఒకేలా ఉండటంతో జరిగిన తప్పిదం

ఇద్దరు లబ్ధిదారుల పేర్లు ఒకేలా ఉండటంతో గుర్తింపు వివరాలను పూర్తిగా పరిశీలించకుండానే ఒకరి చెక్కును మరొకరికి అందించినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. చెక్కు పొందిన లబ్ధిదారురాలు ఇప్పటికే పలుమార్లు బ్యాంకు నుంచి నగదు డ్రా చేసుకున్నట్లు బాధితులు చెబుతున్నారు.

ఈ విషయంపై అసలైన లబ్ధిదారులు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించగా, అధికారులు జరిగిన తప్పిదాన్ని వివరించి, చెక్కు సొమ్ము తీసుకున్న వారి నుంచి డబ్బులు తిరిగి ఇప్పించి అసలైన లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

### త్వరగా న్యాయం చేయాలని వేడుకోలు

తమ కుటుంబం పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉందని, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ తమ ఆడపిల్లల వివాహాల కోసం లక్షల రూపాయలు అప్పులు చేశామని రాథోడ్ శాంతిబాయి, గేమ్యా దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి సాయం తమలాంటి పేద కుటుంబాలకు ఎంతో కీలకమని, ఇప్పటికే మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని తెలిపారు. తమకు రావాల్సిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సొమ్మును వీలైనంత త్వరగా ఇప్పించి న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులను వేడుకున్నారు.

### పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ వివరణ

ఈ ఘటనపై పెద్దేముల్ మండల తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ ను వివరణ కోరగా....

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారుల పేర్లు ఒకేలా ఉండటంతో రెవెన్యూ క్రింది స్థాయి సిబ్బంది పొరపాటున ఒకరి చెక్కును మరొకరికి అందజేశారని తెలిపారు. విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే అసలైన లబ్ధిదారులతో మాట్లాడినట్లు చెప్పారు. చెక్కు సొమ్ము తీసుకున్న వారి నుంచి డబ్బులు తిరిగి ఇప్పించి నిజమైన లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి వారికి న్యాయం చేస్తామని తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ స్పష్టం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

- లైన్స్ క్లబ్ అధ్యక్షులు
- రాజనకు రామచంద్రం



**సెప్టెంబర్ 09 సీ కే న్యూస్ చేగుంట:** చేగుంట : లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్, సూరారం వారి సహకారంతో ఐ డిస్టిక్ చైర్పర్సన్ మంచుకట్ల శ్రీనివాస్ అధ్యక్షతన చేగుంట మండలం లోని రాంపూర్, మక్కారాజుపేట, చిట్టోజిపల్లి, గ్రామాలకు చెందిన 48 మందిని ఉచిత కంటి ఆపరేషన్ల కోసం ఆసుపత్రికి తరలించడం జరిగిందిని

గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న పేద, అవసరమైన ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట నిరంతరం వివిధ ఆరోగ్య సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని . ఇందులో భాగంగా ఆయా గ్రామాల నుండి కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి, వారికి కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం వైద్యుల సూచన మేరకు 48 మందిని ఉచిత కంటి ఆపరేషన్ల నిమిత్తం మల్లారెడ్డి హాస్పిటల్‌కు తీసుకెళ్లడం జరిగింది అన్నారు,

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ రాజనకు రామచంద్రం మాట్లాడుతూ, ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం, అవసరమైన వారికి అండగా నిలవడం లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా మరిన్ని ఉచిత వైద్య సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

ఈ సేవా కార్యక్రమానికి సహకరిస్తున్న మల్లారెడ్డి హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్యులు, సిబ్బందికి లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు
లయన్ రాజనకు రామచంద్రం, బుర్కా నాగరాజు, ఫాస్ట్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, అంబాటి సురేష్, సర్పంచ్ దుర్గా రాములు గౌడ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామకంఠం భూమిని కబ్జా నుండి కాపాడండి



**కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని.. ఎన్‌హెచ్ భవనాన్ని అక్కడే నిర్మించాలి**
**తహసీల్దార్‌కు గాజీపూర్ గ్రామస్తుల వినతి**

**సీకే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, సెప్టెంబర్ 09**
పెద్దేముల్ మండల పరిధిలోని గాజీపూర్ గ్రామంలో గ్రామకంఠం భూమి ఆక్రమణకు గురైందని, ఆ భూమిపై సమగ్ర సర్వే నిర్వహించి కబ్జాకు గురైన భూమిని గ్రామానికి తిరిగి స్వాధీనం చేయాలని కోరుతూ గ్రామ మాజీ సర్పంచ్ తలారి వీరప్ప, ఉపసర్పంచ్ జి.ఎల్లప్ప, గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు బుధవారం పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాజీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తలారి వీరప్ప మాట్లాడుతూ....

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలోని హనుమాన్ మందిరం వెనుక సుమారు 10 గుంటల గ్రామకంఠం భూమి ఆక్రమణకు గురైందని ఆరోపించారు. గాజీపూర్ గ్రామ సర్పంచ్ భర్త పట్లోళ్ల లాల్‌రెడ్డి, మరో వ్యక్తి జనార్దన్‌రెడ్డి కలిసి ఈ భూమిని కబ్జా చేసి దొడ్లుగా వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

గాజీపూర్ గ్రామానికి ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ హెచ్‌జీ భవనాన్ని గ్రామకంఠం భూమిలోనే నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఊరచెరువు శిఖం భూమిలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. శిఖం భూమిలోని హరితహారం చెట్లను తొలగించి భవన నిర్మాణానికి పునాదులు వేయడం సరికాదని అన్నారు. గ్రామకంఠం భూమిని సర్వే చేసి, కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని, అదే స్థలంలో ఎస్ హెచ్జీ భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్ జి.ఎల్లప్ప, వార్డు సభ్యులు, గ్రామస్తులు అధికారులను కోరారు. తాము గ్రామ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వ భవనం శిఖం భూమిలో కాకుండా గ్రామకంఠం భూమిలో నిర్మించాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు.

అదేవిధంగా గాజీపూర్ గ్రామంలో సర్పంచ్‌కు బదులుగా ఆమె భర్త పట్లోళ్ల లాల్ రెడ్డి పెత్తనం చలాయిస్తూ బడుగు, బలహీన వర్గాల ప్రజలను బెదిరింపులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. అదే విధంగా గ్రామంలో కుటుంబాల మధ్య, అన్నదమ్ముల మధ్య వివాదాలు సృష్టిస్తూ ఇబ్బందికర పరిస్థితులకు కారణమవుతున్నారని ఆరోపిస్తూ, దీనిపై కూడా అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గతంలో ఊరచెరువులోని పెంటగుంతల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, ఒక బాలుడు గుంతలో పడి మృతి చెందిన ఘటన కూడా జరిగిందని తలారి వీరప్ప తెలిపారు. అనంతరం ఆ గుంతలను పూడ్చి హరితహారం కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటామని చెప్పారు. తాను చెరువు శిఖం భూమిని కబ్జా చేశానంటూ చేస్తున్న ఆరోపణలు నిరాధారమని పేర్కొన్నారు. గ్రామకంఠం భూమిని తక్షణమే సర్వే చేసి, ఆక్రమణలు ఉంటే తొలగించి, ప్రభుత్వ భవనాన్ని గ్రామకంఠం భూమిలో నిర్మించేలా చర్యలు తీసుకోవాలని గాజీపూర్ గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జి.ఎల్లప్ప, వార్డు సభ్యులు అనిల్, భీమప్ప, సీనియర్ నాయకులు సాయిలు గౌడ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముస్తఫా, వీరేందర్ చారి, ఖయ్యూం, పాషా, వెంకటయ్య గౌడ్, లాలప్ప, వెంకట సాయి, అన్నసారం వెంకటయ్య, శివకుమార్, రఘుచారి, డి. మహేష్, చెర్ల అంజి, బ్యాగరి శంకరప్ప, వీరు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.